# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

''ఏమోయ్... మనందరివీ ఓ నాల్గేసి జతలు బట్టలు సర్దు. సాయంత్రం మనం ఊరెళుతున్నాం'' చెప్పాడు కామేశం వాళ్ళావిడ కామేశ్వరితో.

''ఏ ఊరండీ... ఇంత హఠాత్తుగా. అందరూ బాగున్నారు కదా!'' ఆందోళన వెలిబుచ్చింది కామేశ్వరి.

''ఛ... వెధవ అపశకునం మాటలూ నువ్వూనూ... అందరూ క్షేమం. ఇంక నీ ధర్మ సందేహాలు... యక్ష ప్రశ్నలూ ఆపి... చెప్పింది చెయ్యి'' ఆర్డరు జారీ చేశాడు కామేశం.

ప్చ్... వెర్రిమొహంది హఠాత్తుగా ఊరెడుతున్నాం అనగానే... ఎవరికైనా బాగాలేదా అన్న సందేహం. నిజమేలే... ఎవరికైనా ప్రాణంమీదకొస్తే తప్ప... పెళ్ళయి ఏడేళ్ళు కావస్తున్నా తను ఎప్పుడూ ఎక్కడికీ తీసుకెళ్ళకపోయె మరి. తను మాత్రం ఏం చేస్తాడు. మధ్యతరగతి మానవుడు. పొద్దుకూ, ముద్దకూ సరిపోతుంది. ఈ మధ్యతరగతి బ్రతుకులింతే... అంతకు మించి సరదా ప్రయాణాలూ, జల్సా షికారులూ తమకెలా కుదుర్తాయి. అందుకే బాగా ఆలోచించే తను ఓ నిర్ణయం తీసుకున్నాడు. జన్మానికో శివరాత్రి అన్నట్లు, తమ చిన్న ముచ్చటా తీరుతుంది. పెద్ద ప్రమాదమూ తప్పుతుంది. తన ప్లాన్‌కు తనే ఉప్పొంగిపోయాడు. ఏమైనా కామేశం, నీ బుర్ర భూగోళం రా బ్రదర్... ఏదో కాలం కలిసిరాక యిలా గుమస్తాగా మిగిలిపోయావు కానీ... తెలివితేటలకేం లోటు!

''అబ్బ ఏంటండీ... ఈ హఠాత్ ప్రయాణం ఏమిటీ? ముఖం అలా వెయ్యి క్యాండిల్ బల్బులా

## పూర్ కామేశం

- మీనాక్షి శ్రీనివాస్



## పిల్లి

"ఏరా! బాధ పడ్తున్నావ్?" అని అడిగాడు గోపాల్ మిత్రుడు కృష్ణ.

"ఏంలేదు. ఉదయం మా ఆవిడ నిద్రలేచి పిల్లి ముఖం చూసింది. అందుకే భయంగా వుంది" అన్నాడు గోపాల్.

"ఏం...మీ ఆవిడకి ఏమైనా అవుతుందని భయమా?"

"కాదు. పిల్లికి ఏదైనా అవుతుందేమోనని..."

**- ఎస్.జ్యోత్స్నసురేష్** (కర్నూలు)

## గుండు

"ఎప్పుడూ గుండుతో కనిపిస్తారు. ఇది ఫ్యాషన్ కోసమా?" అడిగాడు సుబ్బారావు.

"మా ఆవిడ దేవుణ్ని ఏ కోరిక కోరినా నా తలనీలాలు ఇచ్చేస్తానని మొక్కుకుంటుంది. అందుకే ఇలా కనిపిస్తాను" చెప్పాడు అప్పారావు.

## డ్యూటీ

"ఎప్పుడూ టీ క్యాంటిన్ దగ్గర, క్లబ్ దగ్గర కనబడతావు. డ్యూటీ ఎప్పుడు చేసినట్లు?" వామనరావుని చనువుగా అడిగాడు కాస్త పరిచయమున్న రంగారావు.

"అదా... ఓటీ రోజు చేస్తాలే డ్యూటీ" సమాధానమిచ్చాడు వామనరావు.

**-ఎల్.సత్యానందం** (జయపురం)

## నరకం

నరకంలో యమభటులు ఓ పాపిని ఎన్ని చిత్రహింసలు పెట్టినా అతడు నవ్వుతూ ఉండిపోయాడు.

యమభటులు విస్తుపోయి "బాధనిపించడం లేదా?" అని అడిగారు జాలిపడుతూ.

"నా భార్య పెట్టిన హింసలతో పోలిస్తే ఇవెంత?" తాపీగా జవాబిచ్చాడు.

**- రాచకొండ లక్ష్మీనారాయణరావు** (వరంగల్లు)




వెలిగిపోతోంది. కారణం ఏమిటీ?"

"చెబుతా చెబుతా" అన్నాడు కామేశం చిద్విలాసంగా.

"ఏదడిగినా చెబుతా చెబుతా అంటారేగానీ, ఏదీ చెప్పరే. కొంపదీసి మనకేమయినా లాటరీ కానీ తగిలిందా? అయినా మీకు లాటరీ టికెట్ కొనే అలవాటు లేదే" ప్రశ్న సమాధానం తనే చెప్పేసుకుంది కామేశ్వరి.

"పిచ్చి కాముడూ... నోరు తెరిచి యిది కావాలి అని అడగడం కూడా తెలీని నీకు ఏమీ యివ్వలేకపోతున్నాను. అందుకే మనం చిన్న ప్లెజర్ ట్రిప్ వెడుతున్నాం. ఎక్కడికీ, ఏమిటీ అనేది మాత్రం సస్పెన్స్. వివరాలు అడగకు. చెప్పింది చెయ్యి. పిల్లలకు ఎటూ సెలవులు, నేను ఓ వారం.."

మధ్యలోనే అందుకుంది కామేశ్వరి. "పండగ పూట ఇంట్లో వుండక ఎవరింటికెడతాం. అమ్మ వాళ్ళూ, అత్తయ్యా వాళ్ళు అంతా కలిసి తీర్థయాత్రల కెళ్ళారుగా, ఇంకెక్కడికి?" ఏదో అనబోతున్న కామేశ్వరి నోరుమూసి దగ్గరగా లాక్కుని...

"అది సస్పెన్స్. మనం నలుగురం ఆనందంగా ఎక్కడ గడిపినా అది మనకు పండుగే కదా. సో... యింక ప్రశ్నలతో వేధించక హేపీగా రెడీ కండి. నేను ఈ రోజునించే వారం రోజులు సెలవు పెట్టేసా. త్వరగా తెమిలితే బజారుకెళ్ళి ప్రయాణానికి కావలిసిన సరంజామా కొనుక్కుందాం"

ఎప్పుడూ బడ్జెట్ లెక్కలు అంటూ ఆచితూచి ఖర్చుపెట్టే కామేశం కాస్త భారీగానే ఖర్చుపెట్టాడు బజారులో. కాస్త చవకలో పిల్లలిద్దరికీ బట్టలూ, నాకెందుకండీ అంటున్నా వినకుండా కామేశ్వరికి ఒక చీరా. యిలా...

నలుగురూ సాయంత్రం అవుతూనే భోజనం కానిచ్చి, యిల్లు తాళం పెట్టి స్టేషనుకు బయలుదేరారు. వైజాగ్ బండి ఎక్కించిన కామేశంతో, "యిప్పడంత దూరం ఎందుకండీ, ఎవరిదయినా ఏదయినా ఫంక్షన్ వుందా. అయినా మనవాళ్ళెవరూ వైజాగ్‌లో లేరే" ఆరాతీసింది కామేశ్వరి.

"అబ్బబ్బ చెప్పేదాకా వదలవా నువ్వు" అంటూ విసుక్కున్నాడు కామేశం.

హైదరాబాద్ నుంచి వైజాగ్ వెళ్ళడం అంటే ఓ రాత్రంతా రైల్లోనే. పిల్లలు మహా సంతోషపడిపోతున్నారు. కామేశ్వరికి సరదాగానే వుంది. ఇదో కొత్త అనుభవం. అయినా ఇలా సరదాల కోసం ఖర్చుపెడితే నెలంతా ఎంత యిబ్బంది పడాలో తెలిసినది కనుక కొంచెం బెంగగానే వుంది.

కామేశం దిల్‌ఖుష్. అసలు తమ పెళ్ళయ్యాక కామేశం ఇంత హుషారుగా వుండటం ఎప్పుడూ చూడలేదు.

మొత్తానికి తెల్లారి రైలు వైజాగ్ స్టేషన్ చేరింది. స్టేషన్‌లో దిగి విశ్రాంతిగదిలో దంత ధావనాలు వగైరా కానిచ్చి వెంట తెచ్చుకున్న పులిహోర పెరుగు వేసుకుని తినేసారు. హమ్మయ్య! యింక ఎంత లేటయినా ఫర్వాలేదు అనుకుంటూ ప్లాట్‌ఫారం మీదకు చేరి ఎదురుచూడసాగాడు కామేశం. పిల్లలు వాళ్ళ కబుర్లలో వాళ్ళు పడ్డారు.

'ఏమిటో ఈ పెద్దమనిషి... ఎవరికోసం ఎదురుచూస్తున్నారో చెప్పరు, ఎక్కడకు తీసుకెడుతున్నారో చెప్పరు' అనుకుంటూ మనసులోనే విసుక్కుంది కామేశ్వరి.

అరకువాలీ వెళ్ళే రైలు అనౌన్స్‌మెంట్ వింటూనే ఎలర్ట్ అయిపోయాడు కామేశం. కామేశ్వరి ముఖం చింకి చేటంతయింది. అంటే యిప్పుడు తమ ప్లెజర్ ట్రిప్ అరకువాలీ అన్నమాట... ఎంతో సంబరపడిపోయింది. చిన్నపిల్లలా ఆనందపడుతున్న కామేశ్వరిని చూస్తూనే వుండిపోయాడు కామేశం. తను తీసుకున్న నిర్ణయం సరైనదే అని నూటొక్కసారి అనుకున్నాడు మనసులోనే.

రైలు నెమ్మదిగా వచ్చి ఆగింది. కొంచెం రద్దీగానే వున్నా ఎలాగో నెట్టుకుంటూ ఎక్కి ఓ సీటులో సర్దుకోగలిగారు కామేశం అండ్ కంపెనీ.

"అబ్బ ఎంత మంచివారండీ... నాకు అరకువాలీ చూడాలని ఎప్పటినుంచో కోరిక... అది ఎలాగో తెలిసి మీరు నన్నిలా ఆనందపరచాలని సడన్‌గా నాకు చెప్పకుండా ఈ ట్రిప్ పెట్టారు కదూ... మీరు నిజంగా ఎంత మంచివారండీ" అంటూ తెగ సంబరపడిపోయింది కామేశ్వరి.

తన ఆలోచనల వెనకనున్న పరమార్థం ఏదయినా ఈ ట్రిప్ తనకూ, కామేశ్వరికీ, పిల్లలకూ కూడా ఆనందాన్నివ్వడం చాలా హాయనిపించింది కామేశానికి. ఎంత జాగ్రత్తగా ఖర్చుపెట్టినా తమ నలుగురికీ కలిపి వెయ్యిపైనే ఖర్చవుతుంది. ఎలా అయినా ఇంటిదగ్గరున్నా యిందులో సగమైనా ఖర్చవుతుంది. అలా వాళ్ళకీ వీళ్ళకీ అప్పనంగా యిచ్చేబదులు అదేదో తమ ఆనందానికే ఖర్చుపెట్టుకుంటే అదో ఆనందం కదా. ఇది 'సరదా తీర్చిన దసరా' అనుకుందాం. లేకపోతే ఇంటిదగ్గర వుంటే 'దసరా' అంటేనే ఠారు పట్టుకుంది. అమ్మో, అమ్మో ఇవి దసరా మామూళ్ళా... రౌడీ మామూళ్ళా. తమ చిన్నప్పుడూ యిచ్చేవారు ఏదో సరదాకి చిన్న చిన్న బహుమతులూ, ఏవో ఒకటో రెండో రూపాయలు. అది కూడా యింట్లో పనివాళ్ళకీ, రోడ్లూడ్చేవాళ్ళకీ అంతే కానీ, ఇలా హడలి చచ్చేలా రౌడీమామూళ్ళలా వసూలు చేయడమా? ఐదు పదీ కూడా పోయి

ఏకంగో ఏభయి.. వందలే. అదికూడా ఒకళ్ళకా, యిద్దరికా... ఇంట్లో పనిమనిషితో మొదలు ఆఫీసులో బంట్రోతుల వరకూ. దసరా అంటే 'మామూళ్ళ' జ్వరం వచ్చేస్తోంది.

టెలిఫోన్ వాళ్ళని, పోస్ట్‌మాన్‌కు (ఇంట్లోనూ, ఆఫీసులోనూ) గ్యాస్ వాళ్ళకు, మున్సిపాలిటీ, పాల వాళ్ళకు, రిక్షా వాళ్ళకు, ఆఖరుకి పిల్లల స్కూల్లో ఆయాలకు, వాచ్‌మెన్‌లకు... ఓరినాయనోయ్ యివేం మామూళ్ళురా బాబు. చిన్న చితకా మర్చిపోయినా యివన్నీ కలుపుకుంటే ఎంతలేదన్నా ఐదారు వందలు హుష్‌కాకి. అందుకే యింత మాస్టర్ ప్లాన్ వేశాడు. ప్రతి చిన్న దానికీ చూసుకుంటూ చూసుకుంటూ గీచి గీచి ఖర్చు పెట్టుకున్నా, నెలంతా గడవడం కష్టంగానే వుంటోంది. అయినా ఈ రౌడీ మామూళ్ళ బాధ తప్పదు. యిప్పుడు హాయిగా పండుగ వెళ్ళేవరకూ, అరకు లోయ అందచందాలు చూస్తూ హాయిగా గడిపేస్తే సరదాగానూ వుంటుంది. మామూళ్ళ బెడద తప్పుతుంది.

"అబ్బా... రైల్లోంచి చూస్తుంటే ఎంత బాగుందో సీనరీ... ఇంక టన్నల్స్ రాలేదేమిటీ... రైలు టన్నల్స్ లోంచి వెడుతుందట కదా... ఎప్పుడో మా ఫ్రెండ్స్ చెప్పారు. చాలా బాగుంటుందట. అబ్బ మీరెంత మంచి వారండీ. చక్కటి ఆలోచన వచ్చింది. నిజంగా ఈ దసరా మన సరదా తీర్చిన దసరా" అంటూ మురిసిపోతున్న కామేశ్వరిని మురిపెంగా చూసుకున్నాడు కామేశం ఆలోచనలనుంచి బయటపడుతూ.

కాకా హోటల్‌లో రూమ్ తీసుకున్నా, వారం రోజులకూ కలిపి ఇంకో వెయ్యి పైనే అయింది లాడ్జింగ్, బోర్డింగ్‌లకి. మనసులో లెక్కలు వేసుకుంటూనే వున్నాడు కామేశం. ఎంత కాదనుకున్నా అలవాటయిన ప్రాణం. లెక్కలు చూసుకోకుండా వుండలేదుగా. అనుకున్న దానికన్నా కాస్త ఎక్కువే అయింది. ఆ... అయితే అయిందిలే ఎంజాయ్ చేసాంగా. ఇంకో ఖర్చు తగ్గించుకుంటే సరి సర్దుకునే వరకూ... ఇలా సాగుతూనే వున్నాయి కామేశం ఆలోచనలు.

జాలీ ట్రిప్ అయిపోయింది. తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు.

ఇంటికి రాగానే...

"అదేమిటమ్మగోరూ... చెప్పా పెట్టకుండా ఏడకెళ్లి పోయారు? అందరూ బాగున్నారు గందా..." అడిగింది పనిమనిషి నర్సమ్మ కామేశ్వరిని.

"ఆ... ఏదో అనుకోకుండా వెళ్ళాల్సి వచ్చిందే... అందరూ బాగానే వున్నారు" సమాధానం చెప్పింది కామేశ్వరి.

"అమ్మా! దసరా పండుగకో పాతచీర, యాభై రూపాయలు యిప్పించండీ, పండుగనాడే అడుగుదాంలే అని ముందు అడుగలేదు" వింటున్న కామేశం గుండె గుభేల్మంది.

"ఎందుకే మేం పండుగకు లేం కదా యిక్కడ. అసలే బోలెడు ఖర్చులో వుండి మళ్ళీ ఇదెక్కడి గొడవరా" అనుకుంటూ దాటవేయబోయింది కామేశ్వరి.

"భలేవారే అమ్మగారూ! లేకపోతే మాత్రం ఏం... మీ పండగ మామూళ్ళు మామూళ్ళేనమ్మా... అంతా యిచ్చేసారు. ఊరెళ్ళొచ్చిన పంకజంగారు కూడా నిన్న సందేల యిచ్చారు. మీరు యిప్పుడు ఈయండమ్మా" నర్సమ్మ డిమాండ్ చేసింది.

"అలాగేలే. సాయంత్రం చూద్దాం" అంది కామేశ్వరి.

'అయ్యబాబోయ్, ఊళ్ళో లేకపోయినా ఈ మామూళ్ళ దెబ్బేమిట్రా నాయనా' మనసు గొల్లుమంది కామేశానికి.

'వూరుకో... నువ్వు మరీను. ఏదో యింటి పనిమనిషి కనుక తప్పదు. ఇంకెవ్వరికీ అక్కరలేదు' అంతలోనే ఓదార్చింది మనసు.

అన్యమనస్కంగానే ఆఫీసుకు బయలుదేరాడు కామేశం. దారిలోనే ఎదురయ్యారు పోస్ట్‌మాన్, టెలిఫోను వాళ్ళూ.

"ఏంటిసార్, ఎప్పుడొచ్చారు. నాలుగయిదుసార్లు వచ్చాం. మీరు లేరు. మా పండగ మామూలు" అంటూ ఆగాడు టెలిఫోన్ లైన్‌మెన్ వీరన్న.


"దసరా వెళ్లిపోయింది కదయ్యా. యిప్పుడేం మామ్మూలు?" అంటూ తప్పించుకోబోయాడు కామేశం.

"భలేవారేసార్! పండుగ వెళ్ళి యింకా రెండురోజులు కూడా కాలేదు. అయినా పాపం సమయానికి ఊరెళ్ళాల్సి వస్తే మీరు మాత్రం ఏం చేస్తారులెండి. అయినా సారు అలాంటి వారుకారు. డబ్బులికి చూసుకోడు. వచ్చేక అయినా ఇస్తాడురా అని నేను మా వాళ్ళకి చెబుతూనే వున్నా. కదరా సాంబు..." అంటూ ప్రక్కవాడిని అడిగేసరికి కామేశం గొంతులో పచ్చివెలగ పడినట్లయింది. ఓర్నీ అసాధ్యులారా... ముందరికాళ్ళకు బంధం అనుకుంటూ ఏడుపు ముఖంతో జేబులోంచి ఓ పది తీసి యివ్వబోయాడు.

"ఏంటి సార్! ఏదో ధర్మం చేస్తున్నట్లు పదిరూపాయలా... ఓ వంద యివ్వండి, మేం నల్గురం సర్దుకోవాలి అథారిటీగా అడిగాడు వీరన్న. అదయినా మీరు మరీ ఖర్చుల్లో వున్నారు కదా అని. లేకపోతే అసలు ఎవరి దగ్గరా రెండొందలు తక్కువ తీసుకునేది లేదు"

వందయిస్తే కానీ వదిలిపెట్టలేదు వాళ్ళు. ఉసూరుమంటూ జేబులోంచి ఓ వంద

## ది గ్రేట్ సీ



జోర్డాన్ దగ్గర వున్న మృత సముద్రం (డెడ్‌సీ) 49 మైళ్ళ పొడవూ, పదిమైళ్ళ వెడల్పూ ఉంది. అది సముద్రమట్టానికి 1292 అడుగుల దిగువగా 1300 అడుగుల లోతు కలిగి వుంది. ఆ నీట్లో మునిగి చావాలన్నా చావలేం. అక్కడి నీటిమీద మనిషి తేలుతాడు. డెడ్‌సీలో ఉప్పుశాతం ఎక్కువ. ఆ సముద్రంలోకి ప్రవహించే నీటికన్నా ఇగిరిపోయే నీరు ఎక్కువ. అదే బాల్టిక్ సముద్రాన్ని తీసుకుంటే ఇగిరిపోయే నీటికన్నా వచ్చి చేరే మంచి నీరు ఎక్కువ. అందుచేత అందులో ఉప్పుశాతం చాలా తక్కువ.

## నివాస యోగ్యమైనదెంత?

సువిశాల ధరిత్రి అని మనం అనుకునే భూమి మీద మూడువంతుల నేలని సముద్రాలే ఆక్రమిస్తున్నాయి. ఒక్క వంతులోనే నేల వుంది. ఆ తక్కువ నేలలో కేవలం పదిహేను వంతులోనే జన జీవనం సాగుతోంది. మిగతా భూమి దుర్గమారణ్యాలు, కొండలూ ఆవరించుకుని నివసించడానికి యోగ్యం గాలేదు.


## అక్షాంశ రేఖలు

భూమిని ఉత్తర ధృవం నుంచి దక్షిణ ధృవం దాకా నిలువునా అక్షాంశ రేఖలు విభజిస్తున్నాయి. అలాంటివి 360 రేఖలున్నాయి. (అట్లాస్‌మీద గ్లోబుమీద లాగా భూమిమీద రేఖలు కనిపించవు) ఒక రేఖకీ మరో రేఖకీ మధ్య 4 నిముషాల వ్యవధి వుంటుంది.

## చిత్రం-విచిత్రం

ఎవరెస్టు శిఖరాన్ని ఫసిఫిక్ మహాసముద్రంలో అతి లోతైన చోట (హవాయ్ ద్వీపాలకి దగ్గర చాలా లోతు ఎక్కువ) ముంచేస్తే మరో మైలు ఎత్తుంటే గానీ దాని శిఖరం కనిపించదు.

-రాపేటి



తీసి వాళ్ళకి. మరి నాసంగతో అన్నట్లు చూస్తున్న పోస్ట్ మేన్‌కి ఓ యాభై సమర్పించుకుని నీరసంగా సైకిలెక్కాడు కామేశం.

నిప్పులు కక్కుతున్న ఎండలో చెమటలు కక్కుతూ ఆఫీసుకు చేరాడు కామేశం.

''నమస్తే కామేశం అన్నా! ఏంది లీవులో బోయి నావా? అందరు మంచిగున్నారు కదా! నువ్వు లేక ఆఫీసుకు కళే లేదన్నా. మస్తు చిన్నబోయింది. ఏ ఊరెళ్ళినవేటి. అంత నీరసమయినవ్'' అంటూ ప్రేమ ఒలకపోస్తూ పలకరించిన యాదగిరిని చూడగానే సీను అర్థమయిపోయింది కామేశానికి.

కామేశం ఏదో అనబోతుండగానే ''యాదగిరన్నా... ఇంక మన ఆఫీసుల నల్గుర దిక్క కలెక్టు చెయ్యాలే'' అంటూ వచ్చిన సాయిబుని చూడగానే ఒళ్ళు చల్లబడిపోయింది కామేశానికి.

''అరె! సార్ జమాయించిండు'' అంటూ ఏదో అనబోతున్న సాయిబుని...

''జరా ఆగుబే... సార్‌ని లోనికి రానియ్యవా ఏందిరా. నే చెప్పలే సార్. డబ్బులు యాడికీ బోవు. వచ్చినాక అయినా యిస్తాడు పరేషాన్ కావద్దు అని''

విషయం పూర్తిగా అర్థమయిన కామేశం గుండె రాయి చేసుకుని జేబులోంచి ఓ వంద కాగితం తీసి యాదగిరి చేతిలో పెట్టాడు.

''మా దొడ్డసార్. సార్ మంచిగుండాలి'' సాయిబు దీవించాడు.

''వస్తాం అన్నా. బైటకెల్లాల'' అంటూ వెళ్లిపోతున్న ఆ యిద్దరి వంకా వెర్రిగా చూసాడు కామేశం.

ఎటూ యివ్వడం తప్పదని తేలినప్పుడు వాగడం, వాళ్ళచేత వాగించడం ఎందుకూ? అందుకే మనసు ఏడుస్తున్నా ఏడుపు మొహంలో కనిపించనీయకుండా వాళ్ళ మామూలు వాళ్ళకిచ్చేసాడు.

ఇలా దసరాకు ఊళ్ళో లేకుండా పోయినా, వాళ్ళు జాగ్రత్తగా గుర్తు పెట్టుకుని మరీ వసూలు చేస్తారని ఊహించని కామేశానికిదో పెద్ద దెబ్బ.

పాలవాళ్ళు, రిక్షావాళ్ళు, ఆయాలు, ఒకళ్ళనేమిటీ ఎప్పుడూ గుర్తుంచుకోని ప్రతి ఒక్కరూ యిప్పుడు తనను ప్రత్యేకంగా గుర్తుంచుకుని ప్రేమగా పలకరించి మరీ ముక్కు పిండి మామూళ్ళు వసూలు చేసేసరికి కామేశం హతాశుడయిపోయాడు.

తన మాస్టర్ ప్లాన్ ఖరీదు, ఈ రౌడీ మామూళ్ళ ఖరీదు వెరసి చేతిలో చిల్లిగవ్వ లేదు కామేశం దగ్గర.

తీసుకున్న శాలరీ ఎడ్వాన్స్ పోనూ, మిగిలిన జీతం చూసుకుంటే మూర్ఛ వచ్చినంత పనైంది కామేశానికి. ఇంక నెల ఎలా గడవాలి.

ఆఫీసులో యాదగిరి అందరికి వడ్డీకి అప్పిస్తాడు పోనీ... ఓ రెండు వేలు తీసుకుంటే... అమ్మో అప్పు అంటే తెగ భయం కామేశానికి.

అసలు, వడ్డీ కలిపి తన జీతం మొత్తం మింగేస్తాయి. ఒద్దు.. ఏది ఏమైనా ఎన్ని అవసరాలొచ్చినా అప్పు మాత్రం చేయకూడదన్న తన సిద్ధాంతం గుర్తొచ్చి, దానిమీదే నిలబడాలనుకున్నాడు కామేశం. ఏం చెయ్యాలో తోచక చేతులు నలుపుకుంటున్నా కామేశం కంటికి చేతికున్న ఉంగరం కనబడింది నీకు నేనున్నా అంటూ.

తనకున్న ఒకే ఒక్క ఆభరణం. అదీ తన పెళ్ళిలో మామగారు పెట్టినది. చాలాసేపు మనసొప్పలేదు కామేశానికి. కానీ ఏం చెయ్యడం. యింటికి అవసరమైన సరుకులు, నాల్గురోజుల్లో కట్టాల్సిన పిల్లల స్కూలు ఫీజులు, గడవాల్సిన ముప్పైరోజులూ అన్నీ కలిపి కామేశం మనసు గొంతు నొక్కేసాయి.

ఉంగరం తాకట్టు పెట్టినా అసలు, వడ్డీ కలిసి పాపంలా పెరగటం తప్ప తను వెంటనే తీర్చలేడు. అందుకే బాగా ఆలోచించిన మీదట ఉంగరం, బంగారం షాపుకీ, ఓ రెండువేలు కామేశం జేబులోకి మారాయి.

ఆ రాత్రి భోజనం దగ్గర చేతికి ఉంగరం లేకపోవడం గమనించింది కామేశ్వరి.

''ఉంగరం ఏదండీ?'' అదుర్దాగా అడిగింది.

అమ్మేశాననీ నిజం చెప్పి ఆమెని బాధపెట్టేకంటే... పోయిందని అబద్ధం చెప్పడం మంచిదని ముందే నిర్ణయించుకున్న కామేశం–

''ప్చ్... ఏమిటో కాముడూ! ఈ మధ్య అది కొంచెం లూజ్ అయింది. ఎప్పటికప్పుడు తీసేద్దాం అనుకుంటూనే అశ్రద్ధ చేసాను. ప్రొద్దుట ఆఫీసుకెళ్ళేటప్పుడు కూడా చూసుకున్నా, చేతికే వుంది. మరి దారిలో ఎక్కడ జారిపోయిందో? ఎంత వెదికినా దొరకలేదు.

ప్చ్... అది మన పెళ్ళిలో మీవాళ్ళు పెట్టినది'' అంటూ తెగ ఫీలయిపోయాడు కామేశం.

అది ఏమయి వుంటుందో... అప్పు చెయ్యడం యిష్టపడని కామేశం తమ జాలీ ట్రిప్‌కు డబ్బులు ఎలా సర్ది వుంటాడో అర్థమయిన కామేశ్వరి, మరి ఆ విషయం మాట్లాడలేదు. తనకు విషయం అర్థమయిందని తెలిస్తే ఎక్కడ కామేశం బాధపడతాడో, నొచ్చుకుంటాడో అనుకుని...

''పోనీలెండి, బాధపడకండి. అది మనకింతవరకే ప్రాప్తం'' అంటూ ఓదార్చింది.

బాగానే వుంది 'సరదా తీర్చిన దసరా' అనుకుంటూ భారంగా నిట్టూర్చుకుని, ఇద్దరూ... అనుకున్న దొక్కటి, అయినదొక్కటి అన్నట్లయింది కామేశం పని. పాపం పూర్ కామేశం.

★

## రాణీ... రాణీ...



కో-స్టార్స్‌తో లింక్స్ పెట్టి రాసేయ్యడం, ఫ్రెండ్లీగా ఉంటే తప్పుపట్టడం, షూటింగ్ గాప్‌లో ఎవరితోనైనా క్లోజ్‌గా మూవ్ అయితే అదోలా చూడ్డం, నామీద కథలు కథలుగా ప్రచారం చేయడం... ఇవన్నీ సిల్లీ థింగ్స్ అనిపిస్తోంది. మరి ఈ ఫీల్డ్‌లో నలుగురితో మూవ్ కాక కామ్‌గా ఎలా కూచుంటాం చెప్పండి. లైఫ్ అన్నాక కాస్తయినా ఎంజాయ్‌మెంట్ ఉండాలిగా! ఆమాత్రం స్వేచ్ఛ కూడా లేని లైఫెందుకు? దండగ అంటోంది రాణీముఖర్జీ. నిజమే! ఏ ఆనందాలూ లేని లైఫ్ వేస్ట్. బీ హేపీ రాణీ! ఎవరి మాటలూ పట్టించుకోకు ఓకే!

-ప్రియ

